

వేంకటేశ్వర ఆలయం వద్ద ఎమ్మెల్యే బాలూనాయక్

## వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

దేవరకొండ, డిసెంబర్ 13: పట్టణంలోని గరుడాద్రి వేంకటేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే బాలూనాయక్ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, సిరందాసు కృష్ణయ్య పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు సన్మానం

దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి బుధవారం ఎమ్మెల్యే బాలూనాయక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ ఖాతిజాబేగం, రేణుక, రాధ, చిట్టెమ్మ, విజయ లక్ష్మి, మేరి, అనిత, శోభ పాల్గొన్నారు.



హాలియాలో ఆటోడ్రైవర్ల నిరసన ర్యాలీ

## ఉపాధి కోల్పోతున్నాం.. సర్కారే ఆదుకోవాలి

హాలియా, డిసెంబర్ 13: ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోతున్నారని, సర్కారే ఆదుకోవాలని ఆటో డ్రైవర్లు డిమాండ్ చేశారు. బుధవారం హాలియాలో ఆటో డ్రైవర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. హాలియా ప్రధాన సెంటర్‌లో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో వందలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే ఏదో మంచి జరుగుతుంది అనుకుంటే తమ పొట్ట మీద కొట్టారని అన్నారు. దేవరకొండ, నాగార్జునసాగర్, సూరేపల్లి, పేరూరు రూట్ల ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**CHANGE OF NAME**

I AFIFA ANJUM W/O AZEEM MAHAMMAD R/o 22-27, BABANSAHEB GUDEM, NAKREKAL TOWN CHANGED MY NAME TO MISKIN MD VIDE AFFIDAVIT DATED 12-12-2023 SWORN BEFORE NOTARY M LENIN BABU

NLG-

**FLAT FOR SALE**

★ HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

**WANTED**

★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# సీఎంఆర్ లక్ష్యం చేరుకునేనా ?

- మిగిలింది 16 రోజులు.. రావాల్సింది 75 వేల మెట్రిక్ టన్నులు
- సూర్యాపేట జిల్లాలో కొన్ని మిల్లుల మాయాజాలం
- కోట్లాది రూపాయల విలువ చేసే ధాన్యం గోల్‌మాల్



మిల్లుల్లో నిల్వ బియ్యం బస్తాలు

సూర్యాపేట, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి రాష్ట్రంలో సీఎంఆర్ అంటే చాలు అటు మిల్లర్లకు, ఇటు అధికారులకు పంట పండేది. ప్రభుత్వం కొనుగోలు చేసే ధాన్యాన్ని మిల్లింగ్ కోసం తీసుకుని ఎగనామం పెట్టడం అనవాయితీగా ఉండె. చాలాచోట్ల మిల్లర్లపై కేసులు నమోదు చేయడం, రీకవరీకి చర్యలు తీసుకోవడం కొనసాగేది. గతంలో ఎగనామం పెట్టిన మిల్లుల నుంచి ఇప్పటికీ జిల్లాలో దాదాపు కోట్లాది రూపాయలు రావాల్సి ఉన్నది. రెవెన్యూ రీకవరీ యాక్ట్ ప్రకారం ఆస్తులు జప్తు చేయాల్సి ఉన్నప్పటికీ అది కూడా తూతూ మంత్రంగానే కొనసాగుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు ఇస్తూ ఐకేపీ, పీఏసీఎస్ లాంటి ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేయిస్తున్నది. వాటిని మిల్లింగ్ చేసేందుకు జిల్లాలోని ప్రైవేట్ మిల్లులకు అందజేస్తున్నది. అయితే గడువులోపు ఆయా మిల్లర్లు ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిబంధనల మేరకు బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అందజేయాల్సి ఉన్నది.

### ఈసారి లక్ష్యం చేరుకోవడం కష్టమే..

2022-23 యాసంగిలో జిల్లా వ్యాప్తంగా రైతుల నుంచి 2,57,849 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ ధాన్యాన్ని జిల్లాలోని 59 ఫార్‌బాయిల్డ్, బిన్ని మిల్లులకు మిల్లింగ్ చేసేందుకు ఆయా మిల్లుల సామర్థ్యాన్ని అనుసరించి కేటాయించింది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసిన అనంతరం రా రైస్ అయితే 67 శాతం, బాయిల్డ్ రైస్ అయితే 68 శాతం చొప్పున బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అందించాల్సి ఉన్నది. అయితే ఈ ఏడాది సీఎంఆర్ లక్ష్యం చేరుకోవడం కష్టతరమేనని తెలుస్తున్నది. జిల్లాలో సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో 2,57,849 మెట్రిక్ టన్నుల రా రైస్, బాయిల్డ్ రకం ధాన్యాన్ని ప్రొక్యూర్ చేసి మిల్లులకు పంపించింది. ఈ ధాన్యాన్ని మిల్లింగ్ చేసిన అనంతరం పర్సంటేజీ ప్రకారం ప్రభుత్వానికి 2,09,933 మెట్రిక్ టన్నుల బియ్యం సివిల్ సప్లై శాఖ సేకరించాల్సి ఉన్నది. అయితే సేకరణకు ఇంకా 16 రోజుల వ్యవధి మాత్రమే ఉండగా 75 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రావాల్సి ఉన్నదని అధికారుల ద్వారా తెలిసింది.

### పలు మిల్లుల్లో ధాన్యం మాయం?

జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ కోసం తీసుకున్న ధాన్యాన్ని పలు మిల్లుల యాజమాన్యం తెగనమ్ముకున్నట్లు తెలుస్తున్నది. జిల్లాలో 2,57,849 మెట్రిక్ టన్నుల ధాన్యం ఇవ్వగా ఇప్పటి వరకు 10 నుంచి 20 శాతం సీఎంఆర్ మాత్రమే అందించిన మిల్లులు 10కి పైనే ఉండగా 50 నుంచి 60 శాతానికి పైనే సీఎంఆర్ పూర్తిచేసిన మిల్లులు 11 ఉన్నాయి. వంద శాతం పూర్తిచేసిన మిల్లులు జిల్లాలో 32 ఉన్నాయి. 2022-23 యాసంగికి సంబంధించిన సీఎంఆర్ పరిస్థితే ఇలా ఉంటే అంతకు మునుపు కూడా జిల్లాలో సుమారు 25కు పైనే మిల్లుల నుంచి వందల కోట్ల రూపాయల సీఎంఆర్ పెండింగ్ ఉన్నట్లు సమాచారం. గత యాసంగికి సంబంధించి మిల్లుల నుంచి బియ్యం తక్కువ ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న సివిల్ సప్లై అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### పీడీఎస్ బియ్యంతోనే..

ప్రతి ఏడూ మిల్లులకు ఇచ్చిన ధాన్యాన్ని తెగనమ్ముకుని ప్రభుత్వం పేదల కోసం సరఫరా చేస్తున్న పీడీఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి సీఎంఆర్ కింద వాటినే పెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పేదల కోసం ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తుండగా కొంతమంది దళారులు ఆ బియ్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇలా తక్కువ ధరకు సేకరించిన బియ్యాన్నే రీ సైక్లింగ్ చేసి సీఎంఆర్‌గా పెడుతున్నారు. సీజన్‌లో వచ్చే ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించుకుని సీఎంఆర్ గడువు ముగిసే సమయంలో పీడీఎస్ బియ్యాన్ని సేకరించి అధికారులను మేనేజ్ చేస్తూ లక్ష్యం పూర్తి చేసినట్లుగా చూపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నెలాఖరులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి

- నల్లగొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నీలగిరి, డిసెంబర్ 13. ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం డిసెంబర్ 31లోగా వానా కాలం 2022-23 సీజన్ సీఎంఆర్ డెలివరీ పూర్తిచేసి ఎఫ్‌సీఐకి అప్పగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం తన చాంబర్లో పౌరసరఫరాల అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022-23 సీజన్లో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఅర్ డెలివరీ చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 2.78లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఅర్ (93శాతం) మిల్లర్లు డెలివరీ చేశారని తెలిపారు. మిగిలిన 20 వేల మెట్రిక్ టన్నుల సీఎంఅర్ డిసెంబర్ 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వానాకాలం పూర్తిచేసిన మిల్లర్లు యాసంగి 2022-23 సీఎంఆర్ డెలివరీ వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. యాసంగి 2022-23 సీజన్‌కు సంబంధించి 4.66 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌కు గాను ఇప్పటివరకు కేవలం 1.04 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ డెలివరీ చేశారని తెలిపారు. ఈ విషయంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లను అప్రమత్తం చేస్తూ పౌరసరఫరాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. డీఎస్ఓ వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ నాగేశ్వరావు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు, పౌరసరఫరాల డీటీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్

## రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

చందంపేట, డిసెంబర్ 13: కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు పొందిన రైతులు రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని చందంపేట, నేరేడుగొమ్ము మండలాల వ్యవసాయాధికారులు లక్పతి, శివరాంకుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను ఏఈఓకు అందజేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కొండమల్లేపల్లి: కొత్తగా భూములు రిజిస్ట్రేషన్ చేసుకొని పట్టాదారు పాసుబుక్కులు పొందిన రైతులు రైతుబంధుకు దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జి మండల వ్యవసాయాధికారి వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఆయా పత్రాలను స్థానిక రైతువేదికలో వ్యవసాయాధికారులు అందజేసి కేవైసీ చేసుకోవాలని సూచించారు.

## కడీలను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి వినతి

కట్టంగూర్, డిసెంబర్ 13 : తన భూమిలో కడీలను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని పరడకి చెందిన వెంకులు బుధవారం ఎస్పీ అపూర్వరావుకు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతున్న తన 3.19 గుంటల వ్యవసాయ భూమి చుట్టూ కడీలు పాతగా అదే ప్రాంతంలో హైదరాబాద్‌కు చెందిన ఆకుల బేబీ ఆరు ఎకరాల వ్యవసాయ భూమి కొనుగోలు చేసి దారి కోసం తాను పాతిన కడీలను కూల్చివేసింది. ఇదేమిటని ప్రశ్నించగా తనను కులం పేరుతో దూషించడమే కాకుండా పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టింది. ఇబ్బందులకు గురి చేస్తున్న పోలీసులు, బేబీపై చర్యలు తీసు కోవాలని ఎస్పీకి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెద్దఅడిశర్లపల్లి, డిసెంబర 13: మండలంలోని అజ్మాపురం, రాంపురం గ్రామాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను తాసీల్దార్ శ్రీనివాస పరిశీలించారు. త్వరలో జరిగే ఎంపీ ఎన్నికలలో రెండు కిలోమీటర్లకు దూరంగా ఉన్న గ్రామాలకు ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించినట్లు తెలిపారు. అందులో భాగంగా అజ్మాపురం పరిధిలోని కొట్టాలగడ్డ, మునావత్‌తండా నుంచి నేనావత్ తండాకు ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు పై పరిశీలించారు.